విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 02, మార్చి 2024

హవ్వా... ఆదివారం పాఠశాలలు కొనసాగించాలంటా...!

- సీఎం జగన్‌రెడ్డి మెప్పు కోసమే జీవో జారీచేసిన జిల్లా విద్యాధికారి
- జీవో ఉపసంహరించుకోకపోతే సీపీఐ..ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరసనకు సిద్ధం
- సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు

ప్రతి పాఠశాలకు ఆదివారం సెలవు సర్వసాధారణం. అయితే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి బనగానపల్లె పర్యటన కారణంగా జిల్లా విద్యాశాఖాధికారి సుధాకర్‌రెడ్డి ఆదివారం పాఠశాలలు తెరిపించేలా జీవో జారీ చేయడం సర్వత్రా చర్చనీయాంశంగా మారిందని, ఈ విష యంపై సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. గతంలో పాలించిన ఏ ఒక్క ప్రభుత్వం ఇంతలా వ్యవహరించలేదని, సాక్ష్యాత్తు జిల్లా స్థాయి అధికారే ప్రభుత్వ విధేయుడిగా (ఏజెంట్)గా మారి సెలవు రోజు అయిన ఆదివారం పాఠశాలలు తెరిపించా డాన్ని బట్టి గమనిస్తే సరికొత్త అధ్యాయానికి నాంది పలకడమేనన్నారు. ఆదివారం విధులు నిర్వహించడం ద్వారా ఆయా పాఠశాలలకు చెందిన బస్సుల్లో బనగానపల్లె కు తరలించేందుకు వీలుగా ఉండటానికే ఇలా చేయడం తగునా జిల్లా విద్యాధికారి గారూ..! అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా విద్యాధికారి జారీ చేసిన జీవో తక్షణమే ఉపసంహరించుకొని, యధావిధిగా పాఠశాలలకు సెలవు ప్రకటించాలన్నారు. లేని పక్షంలో సీపీఐ..ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళనలు చేపట్టడానికి సిద్ధంగా ఉన్నామని సదరు అధికారిని రంగనాయుడు హెచ్చరించారు.

విశాలాంధ్ర - నంద్యాల అర్బన్: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి బనగానపల్లె పర్యటన సందర్భంగా నంద్యాలలో విద్యాలయాలను ఆదివారం తెరిపించి సోమవారం సెలవు ప్రకటించాలని జారీ చేయడం దుర్మార్గమైన చర్యని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు, జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ బాబా ఫక్రుద్దీన్‌లు ఖండించారు. రాష్ట్రంలో సెలవు రోజు ఆవారం రోజు ఏస్కూలు, ఏఆఫీసులు తెరవడం లేదు.. కానీ నంద్యాల డీఈవో సుధాకర్‌రెడ్డి ఓకొత్త వరువడిని తెచ్చేందుకు పాఠశాలల బస్సుల కోసం ఆదివారం పాఠశాలలు తెరిపించి సోమవారం సెలవు ప్రకటించమని ప్రకటన జారీ చేయడం ఆబస్సుల్లో బనగానిపల్లెలో జరగనున్న సీఎం బహిరంగ సభకు జనాలను తరలించేందుకు ఇలాంటి దౌర్భాగ్యపు పనులు చేసేందుకు యత్నిస్తున్న జిల్లా విద్యాధికారి సుధాకర్‌రెడ్డి తన ఉద్యోగం మానుకొని వైసీపీ కండువా కప్పుకొని తిరిగితే బాగుంటుందని ఎద్దేవా చేశారు. డీఈవో జారీ చేసిన జీవోను ఉప సంహరించుకొని యధావిధిగా పాఠశాలకు ఆదివారం సెలవు ప్రకటించాలన్నారు. లేని పక్షంలో సీపీఐ ప్రజా సంఘాలు పెద్ద ఎత్తున ఆందోళనలు సంసిద్ధంగా ఉన్నామని రంగనాయుడు, బాబాఫక్రుద్దీన్‌లు హెచ్చరించారు.

మద్యంపై యుద్ధానికి మేము సిద్ధం.. నిషేధానికి జగన్‌రెడ్డి సిద్ధమా..!

విశాలాంధ్ర - నంద్యాల: మద్యంపై యుద్ధానికి మేము సిద్ధమని, నిషేధానికి నువ్వు సిద్ధమా తేల్చుకో జగన్మోహన్‌రెడ్డి అని ఏపీ మహిళా సమాఖ్య జిల్లా నాయకురాలు రజిత, షమీంబేగంలు హెచ్చరించారు. ఏపీ మహిళా సమాఖ్య, నంద్యాల జిల్లాసమితి ఆధ్వర్యంలో మద్యాన్ని నిషేధించాలని కోరుతూ స్థానిక సీపీఐ కార్యాలయం నుండి ప్రదర్శనగా బయల్దేరి సాయిబాబానగర్ వద్ద గత మద్యం షాపు వద్ద ధర్నా నిర్వహించారు.గమనించిన మద్యం షాపు యాజమాన్యం హుటాహుటిన మద్యం షాపును మూసేసి బయటికి వెళ్లిపోయారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మద్యపాన నిషేధం అమలు చేయకపోతే మహిళల ఓట్లువేయరన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి రాకముందు మహిళా లోకాన్ని ఉద్దేశించి రాష్ట్రంలో మద్యపానాన్ని నిషేధిస్తామని చెప్పి హామీ ఇచ్చి, నెరవేర్చకపోగా అధికార పార్టీ నాయకులతో కల్తీమద్యం తయారు చేయించి అమ్మకాలు చేయడంతో మద్యం తాగిన వారు మరణించడంతో తాళి తెగిన మహిళల ఉసురు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి తగులుతుందన్నారు. ఇప్పటికైనా మద్య పానాన్ని నిషేధించాలని లేని పక్షంలో రాబోయే ఎన్నికలలో మహిళలే సీఎంకు తగినబుద్ధి చెప్తారని వారు హెచ్చరించారు.ఈ ధర్నా కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా నాయకురాలు రజిత, షమీం బేగం, లక్ష్మీదేవి, హసీనా నారాయణమ్మ, లక్ష్మీదేవి. ప్రమీల, స్వాతి, ముర్తుజాభి, సుశీలమ్మ తదితరులు పాల్గొన్నారు.

జగన్‌రెడ్డిని జైలుకు పంపాల్సిందే - మాజీ ఉప ముఖ్యమంత్రి కేఈ

విశాలాంధ్ర-డోన్ : ముఖ్యమంత్రి జగన్‌రెడిని జైలుకు పంపాల్సిందేనని మాజీ ఉప ముఖ్యమంత్రి కేఈ కృష్ణమూర్తి స్పష్టం చేశారు. చంద్రబాబు నాయుడు డోన్ ఎమ్మెల్యే అభ్యర్థిగా కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డిని ప్రకటించిన తర్వాత మొట్ట మొదటి సభను శుక్రవారం పట్టణంలోని మధు ఫంక్షన్‌లో నిర్వహించారు. అంతకుముందు పట్టణంలోని అమ్మహొటల్ నుండి రైల్వేగేట్లు, పాత బస్టాండు, స్టేట్ బ్యాంకు మీదుగా భారీ ర్యాలీ నిర్వహించారు.ర్యాలీలో బాణా సంచా పేల్చుతూ కోట్ల, కేఈ జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. ర్యాలీలో డోన్ ఎమ్మెల్యే అభ్యర్థి కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి, మాజీ మంత్రి కే.ఈ ప్రభాకర్,యువ నేత కోట్ల రాఘవేంద్ర రెడ్డిలు ప్రజలకు అభివాదం చేస్తూ ర్యాలీలో పాల్గొన్నారు.అనంతరం టీడీపీ రాష్ట్ర కార్యదర్శి నాగేశ్వరరావు యాదవ్ అధ్యక్షత జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా మాజీ ఉపముఖ్యమంత్రి కే.ఈకృష్ణ మూర్తితో పాటు మాజీమంత్రి కే.ఈ. ప్రభాకర్,మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ, గౌరు చరిత, మీనాక్షినాయుడు,తిక్కారెడ్డి, నంద్యాల టీడీపీ జిల్లా టీడీపీ నాయకుడు కే.వి.సుబ్బారెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా కే.ఈ. కృష్ణమూర్తి మాట్లాడుతూ జగన్ పాలనతో ప్రజలు విసుగు చెందారన్నారు. అకారణంగా కోడికత్తి శీను జైల్లో మగ్గబెట్టారన్నారు. బాబాయ్ వివేకానంద రెడ్డిని చంపింది మా అన్నేనని షర్మిల చెబితోందన్నారు. షర్మిలా ఎప్పుడు నిజమే మాట్లాడతాదన్నారు.జగన్ ఒక్క ఛాన్స్ అని రాష్ట్ర ప్రజలు అవకాశమిస్తే రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా దిగజార్చారన్నారు. చంద్రబాబు నాయుడును ఆ కారణంగా జైల్లో పెడితే రాష్ట్ర ప్రజలు చూస్తూ ఊకుకుంటారా అని మండిపడ్డారు. అధికారంలోకి రాగానే జగన్ జైలుకి పోవడం ఖాయమని వెల్లడించారు. నా మిత్రుడు కోట్ల జయసూర్యప్రకాశ్ రెడ్డిని ఎమ్మెల్యే అభ్యర్థిగా చంద్రబాబు నాయుడు ప్రకటించారన్నారు. ఆయనను ఇక్కడ పది సార్లు గెలిపించాలని కోరారు. ప్రజలంతా కోట్లను ఆశీర్వదించాలని సూచించారు.నాకు టికెట్ ఇవ్వాల్సిందే... . జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో తనకు టిక్కెట్ ఇవ్వాల్సిందేనని మాజీ మంత్రి కే.ఈ. ప్రభాకర్ అన్నారు. నేను పోటీ చేయడానికి అనేక మార్గాలున్నాయని. డోన్ నుంచే పోటీ చేయాలని అనుకున్నప్పటికీ కానీ కొన్ని కారణాల వల్ల తప్పుకోవాల్సి వచ్చిందన్నారు. డోన్ నుంచి మేకల శేషన్న నుంచి కోట్ల,కే ఈ కుటుంబాలు పోటీ చేస్తూనే ఉన్నాయన్నారు. అయితే డోన్ ఎమ్మెల్యే భర్తీ మార్పును గెలువు గుర్రాలకు అవకాశం ఇవ్వాలని ఆలోచనతో చంద్రబాబు నాయుడు,టీడీపీ జాతీయ ఉపాధ్యక్షుడు కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డిని ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించారన్నారు. ధర్మవరం సుబ్బారెడ్డి కూడా కోట్ల మనిషి అయినప్పటికీ... కోట్ల మనిషి వేరు... కోట్ల పోటీ చేయడం వేరని ఆయన అభిప్రాయపడ్డారు. ధర్మవరం సుబ్బారెడ్డిని పోటీ చేయించాలని బుగ్గన ఆరాట పడుతున్నారని... ధర్మవరం సుబ్బారెడ్డిని కోట్ల దగ్గరకు తీసుకోవాలని సూచించారు.

ఏ బిడ్డా..ఇది నాఅడ్డా లెక్కతేల్చుకుందాం- డోన్ మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాత

డోన్ నియోజకవర్గం నా అడ్డా అని డోన్ మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ స్పష్టం చేశారు. డోన్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలుపొంది ఎన్నో పనులు చేశానన్నారు.డోన్ పట్టణం తాగునీటి సమస్యతో ఇబ్బందులు పడుతుంటే గాజుల దిన్నే ప్రాజెక్టు నుంచి కోట్లాది రూపాయల ఖర్చుపెట్టి తాగునీటి అందించానన్నారు. అదేవిధంగా ఫ్లై ఓవర్ నిర్మాణం తోపాటు పలు కాలనీలు అభివృద్ధి చేశానన్నారు. అర్ధరాత్రి ఫోన్ చేసిన అధైర్య పడకుండా అండగా నిలిచానన్నారు. మాకు వ్యాపారాలు లేవు ... కేవలం ప్రజల కోసమే పనిచేసే కుటుంబం మాదన్నారు.ఇక బుగ్గన లెక్కలు తేల్చాల్సిందన్నారు.అధికారం వచ్చినప్పటి నుంచి మైనింగ్ వ్యాపారాలపై పడుతూ... మైనింగ్ యజమానులను తీవ్ర ఇబ్బందులు గురి చేశారన్నారు. మేము అధికారంలోకి రాగానే బుగ్గన లెక్క తెలుస్తామన్నారు. కేవలం 45 రోజులు మాత్రమే ఉందని అందరు కష్టపడి పనిచేసి కోట్ల సూర్యప్రకాశ్ రెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు.

ఇది దోపిడీ ప్రభుత్వం -టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కోట్ల సూర్యప్రకాశ్‌రెడ్డి, డోన్

ఇది దోపిడీ ప్రభుత్వమని డోన్ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కోట్ల సూర్యప్రకాశ్‌రెడ్డి అన్నారు. రైతులకు, పేద ప్రజలకు, ఎస్సీ, ఎస్టీ అణగారిన వర్గాలకు అన్యాయం జరుగుతుందన్నారు. గతంలో కర్నూలు ఎంపీగా మూడుసార్లు పనిచేశానని స్పష్టం చేశారు. రాష్ట్ర విభజన నేపథ్యంలో సోనియా గాంధీ రాష్ట్ర సీఎంగా బాధ్యతలు తీసుకోవాలని సూచించినప్పటికీ తీసుకొని కుటుంబం మాది అన్నారు. గతంలో డోన్ లో కోట్ల సుజాతమ్మ ఎంతో అభివృద్ధి చేశారన్నారు.డోన్ ఎంతో అభివృద్ధి చెందిందన్నారు.డోన్ నియోజకవర్గం కేఈ, కోట్ల కుటుంభాలతోనే అభివృద్ధి చెందిందన్నారు.ఈ కార్యక్రమంలో కోట్ల నివేదిత, కోట్ల రాఘవేంద్రరెడ్డి,కేఈ రుద్ర గౌడ్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శులు కోట్రికే ఫణి రాజ్, వలసల రామకృష్ణ, మాజీ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కేశన్నగౌడ్, ఓబులాపురం శేషిరెడ్డి, బాస్కర్‌నాయుడు, చంద్రపల్లి లక్ష్మీనారాయణ, భూమా నాగన్న ప్యాపిలి శీను, బత్తిని వెంకటరాముడు,అలెబాద్ పరమేష్,బుగ్గన ప్రసన్న లక్ష్మీ, జనసేన నాయకులు బ్రహ్మయ్య ఆలా మోహన్ రెడ్డి చల్లా మదిలేటి తదితరులు పాల్గొన్నారు.

దొంగ ఓట్లను అరికడతాం- కేఈ శ్యాం బాబు

డోన్ లో ఇంతకుముందు ఎంతో అభివృద్ధి జరిగిందని, అయితే కోట్ల, కేఈ కుటుంబాలు ఏమి చేయలేదని కేవలం నేనే అభివృద్ధి చేశానని.. మేము సిద్ధమంటూ ఫ్లెక్సీలు బుగ్గన ఏర్పాటు చేసుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. చంద్రబాబు నాయుడు గెలుపు గుర్రా లను పోటీలు నిలిపాడన్నారు. డోన్‌లో ఎప్పుడో అభి వృద్ధి జరిగిందని పేర్కొన్నారు. డోన్‌లో కోట్ల కుటుం బం గెలుపు ఖాయమని, రాష్ట్రంలో చంద్రబాబు సీఎం కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. మనమంతా ఒకటిగా ఉండి కోట్లను అఖండ మెజారిటీతో గెలిపించుకోవాలని సూచించారు.

ప్రారంభమైన శ్రీశైల మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు

శ్రీకాళహస్తీశ్వర దేవస్థానం తరపున పట్టువస్త్రాలు సమర్పించిన అధికారులు





విశాలాంధ్ర -శ్రీశైలం : మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని 11 రోజుల పాటు నిర్వహించబడే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు శుక్రవారం ఉదయం యాగశాల ప్రవేశంతో శ్రీశైలంలో ప్రారంభమయ్యాయి. ప్రారంభ పూజల్లో భాగంగా ఆలయ ప్రవేశం చేసిన వెంటనే వేదపండితులు చతుర్వేద పారాయణలు చేసి వేద స్వస్తి నిర్వహించారు. వేద పఠనం లోకక్షేమాన్ని కాంక్షిస్తూ శివసంకల్పం బ్రహ్మోత్సవ సంకల్పము లోకం సుభిక్షంగా ఉండి తగిన సమయంలో వర్షాలు పడి పాడిపంటలతో దేశమంతా కూడా సుభిక్షంగా ఉండాలని అర్చక స్వాములు సంకల్పం పట్టించారు. బ్రహ్మోత్సవ కార్యక్రమాలు నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతి పూజ, చండీశ్వర పూజ, కంకణ పూజ,కంకణాధరణ, అఖండ స్థాపన, రుద్రకలశ స్థాపన, సాయంత్రం పూజల్లో భాగంగా అంకురార్పణ, ధ్వజారోహణ, కార్యక్రమాలను ప్రారంభ పూజల్లో భాగంగా ఆలయ అర్చక వేద పండితులు శాస్త్రానుసారంగా నిర్వహించారు. విశేష కార్యక్రమంలో ధర్మకర్తల మండలి చైర్మన్‌రెడ్డి వారి చక్రపాణి రెడ్డి, ఆలయ కార్యనిర్వహణ అధికారి పెద్దిరాజు దంపతులు, ధర్మకర్తల మండలి సభ్యులు, ఆలయ అర్చక, వేద పండితులు పాల్గొన్నారు.

ప్రముఖ శైవ క్షేత్రంగా శక్తిపీఠంగా విరాజుల్లుతున్న శ్రీశైల మహా క్షేత్రంలోని శ్రీభ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్లకు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం తరపున స్వామి అమ్మ వార్లకు నూతన పట్టు వస్త్రాలను ఆ దేవస్థాన కార్య నిర్వహణ అధికారి ఎం.వి.నాగేశ్వరరావు సాంప్రదాయపద్ధంగా స్వామి అమ్మ వాళ్లకు పట్టు వస్త్రాలు సమర్పించారు. విశేష కార్యక్రమంలో కార్యనిర్వహణ అధికారి పెద్దిరాజు ఆలయ అధికారులు అర్చక వేద పండితులు పాల్గొన్నారు.

ఎట్టకేలకు హెచ్ఎం జానకిని సస్పెండ్ చేసిన అధికారులు

ఏఐఎస్ఎఫ్ పోరాట ఫలితమే అంటున్న నాయకులు

విశాలాంధ్ర-బనగానపల్లె : ఏఐఎస్ఎఫ్ పోరాట ఫలితంగా విద్యార్థులను వేధించిన బాలుర ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు జానకి సస్పెండ్ అయినట్లు ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ప్రతాప్ ధనుంజయ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎర్రి స్వామి, జిల్లా కోశాధికారి సురేష్ తెలిపారు. వారు మాట్లాడుతూ కొండపేటలోనిబాలుర ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు జానకి విద్యార్థులతో వెట్టిచాకిరి చేయిస్తూ ప్రార్థన సమయంలో ఎలా పడితే అలా తిడుతూ ఉండేదని అలాగే విద్యార్థులను తోటి ఉపాధ్యాయులను మానసికంగా వేధించిన జానకిని సస్పెండ్ చేసిన ఆర్‌జెడి, డీఈవో, జిల్లా కలెక్టర్, పాఠశాల విద్యాశాఖ కమిషనర్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ ఉదయ్ మహానంది తదితరులు పాల్గొన్నారు.

బాలికల సంక్షేమ ప్రభుత్వ ధ్యేయం

విశాలాంధ్ర -రుద్రవరం : బాలికల సంక్షేమే ప్రభుత్వాల ధ్యేయమని ఐసిడిఎస్ సూపర్వైజర్ లక్ష్మీదేవి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని కస్తూరిబా గురుకుల పాఠశాలలో భేటీ బచావో భేటీ పడావో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలికల విద్య ఉన్నతి బాలికల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం భేటీ బచావో బేటి పడావో పథకాన్ని తీసుకొని రావడం జరిగిందన్నారు. బాల్య వివాహాలు చేయడం వలన కలిగే నష్టాలు ఇబ్బందులను విద్యార్థులు తమ తల్లిదండ్రులకు తెలియజేయాలన్నారు. మహిళా పోలీస్ విద్యార్థులకు గుడ్‌టచ్, బ్యాడ్ టచ్ ల గురించి అవగాహన కల్పించి లింగవివక్షత గురించి తెలియజేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమానికిమహిళా పోలీస్ సామక్క ఉపాధ్యాయ సిబ్బంది అంగన్వాడి కార్యకర్తలు తదితరులు హాజరయ్యారు.

ప్రజా దాహార్తి తీర్చేందుకే చలివేంద్రం ఏర్పాటు

విశాలాంధ్ర-ఆత్మకూరు రూరల్ : ప్రజా దాహార్తి తీర్చేందుకే చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని సీఐ నాగభూషణం పేర్కొన్నారు. జాయ్ పీస్ ఫ్రెండ్స్ సొసైటీ ఆధ్వర్యంలో కరివేన డిపాల్ స్కూల్ దగ్గర చలివేంద్రం ఏర్పాటు చేశారు. ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా సీఐ నాగభూషణం సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఆత్మకూరు హరి ప్రసాద్ మున్సిపల్ కమిషనర్ ఆత్మకూర్, పల్లె చంద్రశేఖర్, రాజగోపాల్ మున్సిపల్ వైస్ చైర్మన్‌లు ప్రారంభించారు అనంతరం కాల్ మీ దగ్గర వచ్చే భక్తులకు వారి చేతుల మీదుగా మజ్జిగ మరియు నీళ్లను అందజేశారు. వారు మాట్లాడుతూ తీవ్రమైన ఎండలు అధికమైన ఉష్ణోగ్రత దృష్టిలో పెట్టుకొని అంతేకాకుండా శివరాత్రి కాలినడకన వెళ్లే శివ భక్తులకు మరియు వాహనదారులకు దాహతిని తీర్చాలని ఉద్దేశంతో ఈ యొక్క చలివేంద్రం ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమన్నారు. వారు చేతులతో మజ్జిగను అందజేశారు. చలివేంద్రం ఏర్పాటు చేసిన టీమ్‌కు వారి వంతుగా సీఐ నాగభూషణం రూ.వెయ్యి విరాళం అందించి సోసైటి సభ్యులను అభినందించారు. కార్యక్రమంలో సొసైటీ సభ్యులు బి రాహుల్, సురేష్, కమల్, చైతన్య, పవన్, రాజేష్, పృథ్వి, కిరణ్, మాధవ్, ఉపేంద్ర, ఉదయ్‌భాస్కర్, హరీష్, శశి ఫణి, మస్తాన్,రాజు ,అంజి, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రవేశ దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర - వెలుగోడు : వెలుగోడు శివారు ప్రాంతంలో ని మాదల్ స్కూల్ నందు 2024 -2025 సంవత్సరనకు 6 తరగతి ప్రవేశానికి ఆన్ లైన్ లో నమోదు చేసి దరఖాస్తులు కోరుచున్నట్లు ప్రిన్సిపాల్ నళిని తెలిపారు.6 తరగతి ప్రవేశానికి పరీక్ష 21 తేదీ ఏప్రిల్ లో నిర్వహించడం జరుగుతుందని అన్నారు. మాడల్ పాఠశాల సిబిఎస్ఇ కి అనుబంధంగా ఉన్నది.ప్రవేశ పరీక్ష 5 తరగతి స్థాయిలో జరుగును.ఈ నెల 1 తేదీ నుంచి 31 తేదీ వరకు దరఖాస్తులు ఆన్ లైన్ లో స్వీకరించబడును.పరీక్ష ఫీజు ఓ.సి,.బి.సిలు, రూ.150లు, ఎస్.సి., ఎస్టీ లు రూ.75 లు చెల్లించాలి. మిగతా వివరాలకై ప్రిన్సిపాల్ ను సంప్రదించాలని కోరారు.

తక్కువ పెట్టుబడితోనే రైతన్నకు అధిక లాభాలు

విశాలాంధ్ర-నందికొట్కూరు: రైతులకు తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు వచ్చే విధంగా పొలంబడిలో చర్యలు తీసుకుంటున్నట్లు డీపీడీ ఆత్మ శ్రీలత రైతులకు సూచించారు. శుక్రవారం నందికొట్కూరు మండల పరిధిలోని మల్యాల గ్రామంలో ఆత్మ సౌజన్యంతో ఎన్ ఎఫ్ ఎస్ ఎం పథకం కింద పొలంబడి యొక్క క్షేత్ర దినోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు డి.శ్రీలత, నందికొట్కూరు ఏడిఏ విజయ శేఖర్, డీఆర్ సీటీఏ శశిధర్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి షేక్షావలి హాజరయ్యారు. ఈ సందర్భంగా రైతులకు తెలియజేస్తూ పొలంబడిలో తక్కువ పెట్టుబడితో నాణ్యమైన అధిక దిగుబడి పొందాలనే ముఖ్య ఉద్దేశం అన్నారు. ఇందులో రక్షక పంటలు, ఎర్ర పంటలు, మిత్ర పురుగులు రక్షించుట మరియు సాంకేతిక పద్ధతుల్లో వ్యవసాయం చేయడం గురించి రైతులకు తెలిపారు.కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ కలిమునీస ఏఈవో పార్వతి, ఆర్.బి.కే. సిబ్బంది, ఎంపీఈవోస్ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు

విశాలాంధ్ర-అవుకు: ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు శుక్రవారం ప్రారంభమయ్యాయి.

పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల పరీక్షా కేంద్రంలో 169 మంది విద్యార్థులకు గాను 165 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. అని జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బాబు తెలిపారు. కిషోర్ కుమార్ డిపార్ట్మెంట్లో ఆఫీసర్గా వ్యవహరించిన ఈపరీక్షా కేంద్రంలో నలుగురు విద్యార్థులు గైర్హాజరయ్యారు. ఆదర్శ పాఠశాల, కస్తూర్బా పాఠశాల, జూనియర్ కళాశాలలో ఉన్న విద్యార్థులు ఈ పరీక్షకు హాజరయ్యారని అన్నారు. పరీక్షా కేంద్రం వద్ద పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేసి 144 సెక్షన్ ను విధించారని అన్నారు. విద్యార్థులకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా వైద్య సిబ్బంది అన్ని రకాల చర్యలు తీసుకున్నారు.

రూ.12 లక్షలు విలువైన జిమ్,ప్లే పరికరాలు ఏర్పాటు

విశాలాంధ్ర- కొలిమిగుండ్ల: మండలంలోని 4 ప్రభుత్వ పాఠశాలల క్రీడ మైదానలలో రాంకో సిమెంట్ యాజమాన్యం ఆధ్వర్యంలో రు 12 లక్షల విలువ జిమ్, ఆట వస్తువులను ఏర్పాటు చేశారు. విద్యార్థులకు ఉపయోగపడేల ఆయా పాఠశాలల్లో ఆట వస్తువులను నిర్మించినట్లు రాంకో యజమానిని తెలిపింది. చింతలాయిపల్లి, కొలిమిగుండ్ల, కనకాద్రిపల్లి ఉన్నత పాఠశాలలో జిమ్మకు సంబంధించిన ట్విస్టర్ ఏయిర్ వాకర్, స్కై వాకర్, షోల్డర్ ప్రెస్, సిట్ అప్ బోర్డ్, లెగ్ బ్రష్ తదితర వాటిని ఏర్పాటు చేయగా, ఇటిక్యాల ప్రాథమిక పాఠశాల యందు 12 అడుగుల బిల్డింగ్ స్ప్రింగ్ ల్యాడర్, 12 అడుగుల జిఎల్ స్లయిడ్ విత్‌ల్యాడర్, డీలక్స్ సర్కిల్ స్ప్రింగ్, మేరీ గోరౌండ్, గ్లోబ్ క్లైంబర్ తదితరు వాటిని ఏర్పాటు చేశారు. ఆయా పాఠశాలల్లోని విద్యార్థులు జిమ్‌ప్లే పరికరాలను సద్విని యోగం చేసుకోవాలని కోరారు. రాంకో యజమాన్యం సిఎస్ఆర్ నిధుల కింద మండలంలోని ఆయా గ్రామాలలో పలు అభివృద్ధి పనులతో పాటు మౌలిక వసతుల కల్పనకు విశేషంగా కృషి చేయ డం పట్ల ప్రజల హర్షం వ్యక్తం చేస్తున్నారు.

మంచినీటి సమస్యను పరిష్కరించాలి

విశాలాంధ్ర-ఆత్మకూరు టౌన్ : మంచినీటి సమస్యను పరిష్కరించాలని గిరిజన సంక్షేమ సంఘం నాయకులు జవహర్ నాయక్ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పట్టణంలోని దుద్యాల రోడ్డు పాత నవాజ్ కట్ట కాలనీలో 3 రోజుల నుంచి కులాయిలకు నీరు రాక కాలనీవాసులు మంచినీటి కోసం, పశువులకు నీరు లేక చాలా ఇబ్బందులు పడుతున్నారు. మున్సిపాలిటీ అధికారులు పట్టించుకోవడం లేదు. వారిని అడిగితే కులాయిలకు నీరు సరఫరా చేసే మోటార్ రిపేరు లో ఉందని అంటున్నారు. ఎండలు ఎక్కువగా ఉండడంతో కాలనీవాసులు తీవ్రంగా నీటి సమస్యను ఎదుర్కొంటున్నారు.అధికారులు మోటార్ రిపేరు చేసే వరకు నీటి ట్యాంకర్‌తో మంచి నీరు సరఫరా చేయాలని కోరుతున్నారు. లేని ఎడల మున్సిపల్ ఆఫీసును ముట్టడిస్తామని హెచ్చరించారు.

6న చంద్రబాబు నంద్యాలకు రాక

విశాలాంధ్ర - నంద్యాల : నంద్యాల పట్టణంలో ఈనెల 6 వ తేదీన రాష్ట్ర పర్యటనలో భాగంగా నారా చంద్రబాబు నాయుడు 6వ తేదీ నంద్యాలకు విచ్చేస్తున్నారని నంద్యాల నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్, టీడీపీ జిల్లా అధ్యక్షులు మల్లెల రాజశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్‌లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు సభను విజయవంతం చేసే దిశగా నంద్యాలలో రాణి మహరాణి థియేటర్ వెనక ఉన్న ఖాళీ స్థలాన్ని పరిశీలించామన్నారు. అంతేకాక నంద్యాల ఎమ్మెల్యే టికెట్ ఎన్ఎండి ఫరూక్ కు కేటాయించిన తర్వాత మొదటిసారిగా నంద్యాలకు వస్తున్న తరుణంలో ఈ సభను విజయవంతం చేయాలని వారు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలను కోరారు.

ధర్మవరం దారేటు.. నేడు రాజకీయ భవిష్యత్‌పై కీలక నిర్ణయం

విశాలాంధ్ర-డోన్: ధర్మవరం సుబ్బారెడ్డి కీలక నిర్ణయం తీసుకోబోతున్నారా అంటే అవుననే చెప్పొచ్చు... నేడు డోన్ నియోజకవర్గ ప్రజలతో ఆయన సమావేశంకానున్నారు.పార్టీలో ఉంటారా... లేక వీడతారా... రెబల్‌గా పోటీ చేస్తారా..అన్న సందేహాలు ప్రజల్లో వినిపిస్తున్నాయి.. కార్యకర్తల నిర్ణయాల ప్రకారమే నా నిర్ణయం ఇప్పటికే ప్రకటించారు. నారా చంద్రబాబు నాయుడు డోన్ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా మూడు సంవత్సరాల క్రితం ధర్మవరం సుబ్బారెడ్డిని ప్రకటించారు. అయితే టీడీపీ, జనసేన ఉమ్మడి అభ్యర్థు ప్రకటన మార్పుపై రోజు ధర్మవరం సుబ్బారెడ్డిని కాకుండా కోట్ల సూర్య ప్రకాష్ రెడ్డిని ప్రకటించారు.దింతో సుబ్బారెడ్డి టీడీపీ నాయకులు, ఆయన వర్గీయుల తో సమావేశంలో నిర్వహించి రాజకీయ నిర్ణయం తీసుకోబోతున్నారు.

ఫలించని చర్చలు: టీడీపీలోనే కొనసాగి కోట్లకు మద్దతివ్వాలని ధర్మవరంతో జరిపిన చర్చలు ఫలించలేదు. ధర్మవరం ఇంటికి మాజీ కేడిసిసి చైర్మన్ లక్కసాగరం లక్ష్మీరెడ్డి వెళ్లి కోట్ల గెలుపుకు సహకరించాలని కోరినట్లు తెలిసింది. సహ కరిం చనని చెప్పినట్లు తెలుస్తోంది. ఏది ఏమైనా నేడు ధర్మవరం ఏ నిర్ణయం తీసుకుంటాడో చూడాలి మరీ.!

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 02,మార్చి 2024

ప్రభుత్వ అనుమతి లేని ల్యాబ్స్‌ను సీజ్ చేయాలి

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : ప్రభుత్వ అనుమతి లేకుండా నిర్వహిస్తున్న ల్యాబ్స్ ను వెంటనే సీజ్ చేయాలని ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో డిఎంఅండ్ హెచ్ ఓ కార్యాలయ ఏవో అరుణకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. శుక్రవారం ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కె.శ్రీనివాసులు, నగర అధ్యక్షులు బాబయ్య నగర నాయకులు మునిస్వామిలు ఉన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ కర్నూల్ నగరం తో పాటు జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతులు లేకుండానే కొంతమంది ఎలాంటి అర్హత లేనటు వంటి వ్యక్తులు ఇష్టం రాజ్యాంగా ల్యాబ్లు (డయాగ్నొస్టిక్) ఏర్పాటు చేసుకొని విచ్చలవిడిగా ఎలాంటి అర్హతలు లేకపో యినా వైద్య పరీక్షలు నిర్వహిస్తూ ప్రజల ఆరోగ్యలతో చెలగాట మాడుతున్నారన్నారు. కర్నూలు నగరంలో జిల్లా వైద్యా ఆరోగ్య శాఖ కార్యాలయానికి కూత వేటు దూరంలో పదుల సంఖ్యలో

డయాగ్నొస్టిక్ సెంటర్లను ఏర్పాటు చేసుకొని వైద్యం కోసం ప్రభుత్వ హాస్పటల్ కి వచ్చే గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే అమాయక ప్రజలకి డాక్టర్లు వైద్య పరీక్షలు చేయించుకొని రమ్మని రాస్తే అక్కడ పని చేసే వార్డు బాయ్ స్లీపర్లకి కమిషన్లు ఇస్తామని ఆశ చూపించి అమాయక ప్రజలను వారి ల్యాబ్‌ల కు తీసుకెళ్లి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారన్నారు. ప్రభుత్వ నిబంధన ప్రకారం డయాగ్నొస్టిక్ సెంటర్లను నిర్వహించా లంటే అర్హత కలిగిన వైద్యులతో పాటు ప్రభుత్వ అనుమతి పొందిన టెక్నీషియన్ తప్పనిసరి ఉండాలని నిబంధన ఉన్నప్ప టికీ ఇవేవీ పట్టించుకోకుండా కర్నూల్ నగరం నడిబొ డ్డులో షైనీ,హెల్త్ కేర్,మెడికేర్,ఉష,శ్రీకృప, బయో, వి ఆర్ కె, పాత్ కేర్,శ్రీయుత, లాంటి దయాగ్నస్టిక్ సెంటర్లో విచ్చలవిడిగా చిన్న చిన్న గదుల్లో ఏర్పాటు చేసుకొని అమాయక ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహిస్తూ వారి ఆరోగ్యంతో ఆటలాడమే కాకుండా అమాయక ప్రజలను ఆర్థిక దోపిడీకి గురి చేస్తున్నా రన్నారు.ఇలాంటి దయాగ్గోస్నిక్ సెంటర్లు నిర్వహిస్తున్న యాజమాన్యాలపై క్రిమినల్ కేసు నమోదు చేసి ఈ ల్యాబ్ లోని వెంటనే సీజ్ చేయాలని వారి డిమాండ్ చేశారు.

విద్యుత్ మీటర్ రీడర్స్ సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర - కర్నూలు : ప్రభుత్వం విద్యుత్ మీటర్ల రిడర్స్ సమస్యలు పరిష్కరించాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎస్ మునెప్ప కోరారు. శుక్రవారం రాష్ట్ర కమిటీ నిర్ణయం మేరకు జిల్లా ఎస్సీని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. సమస్యలపై పలు దఫాలుగా పోరాటాలు చేసి విద్యుత్ యాజమాన్యంతో జరిగినటువంటి చర్చల్లో భాగం గా మీటర్ రీడర్స్ కు స్మార్ట్ మీటర్లు వస్తే ప్రత్యామ్నాయ ఉపాధి కల్పిస్తామన్నారన్నారు. కర్నూలు జిల్లా రాఘవులుని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది అలాగే మీటర్ రీడర్ల సమస్యలను పరిష్కరించాలని చెప్పి విద్యుత్

అధ్యక్షులు బి.రాజు,నంద్యాల జిల్లా మీటర్స్ అధ్యక్షులు రామకృష్ణ ,జిల్లా నాయకులు హుస్సేన్ పీరా, షేక్ లతీఫ్, రాజు, షఫీ ,హరి తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు

విశాలాంధ్ర - కర్నూల్ ఎడ్యుకేషన్ : ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు శుక్రవారం ప్రారంభమయ్యాయి.కర్నూల్ జిల్లా వ్యాప్తంగా మొదటి సంవత్సరం హాజరు కావలసిన 23,120 గాను విద్యార్థులు 22,406 విద్యార్థులు హాజరైనారు. పరీక్షకు హాజరుకాని విద్యార్థిని విద్యార్థులు 714, ఆర్ ఐ ఓ గురువయ్య శెట్టి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్ష నిర్వహించామని వారు తెలిపారు. విద్యార్థులు సకాలంలో హాజరు కావాలన్నారు.

రాయలసీమ విశ్వవిద్యాలయంలో అవగాహన సదస్సు

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్ : రాయలసీమ విశ్వవిద్యాలయంలో రసాయన శాస్త్ర విభాగంలో విద్యార్థులకు, స్పీకింగ్ స్కిల్స్ హైదరాబాద్ వారిచే ఇండస్ట్రియల్ ట్రైనింగ్,అకాడమిక్ ప్రాజెక్ట్స్,రసాయనశాస్త్రంలో ఉపాధి అవకాశాలపైన అవగాహనా సదస్సు జరిగింది. విశ్వవిద్యాలయ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సి.వి కృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య బి.సుధీర్ ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు కేవలం తరగతి గదులకు పరిమితం కాకుండా పారిశ్రామిక, పరిశోధనా సంస్థలతో అనుసంధానం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆచార్య ఎన్.టి.కే.నాయక్, రిజిస్ట్రార్ ఆచార్య ఎన్.అంకన్న, స్పీకింగ్ స్కిల్స్ హైదరాబాద్ సంస్థ ప్రతినిధులు వెంకటేష్,ప్రవీణ్, డాక్టర్ ఏ.జయరాజ్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాద బాధిత రైతులకు ఆర్థిక సాయం

విశాలాంధ్ర - పెద్దకడబూరు : మండల పరిధిలోని కంబదహాల్ గ్రామంలో అగ్ని ప్రమాదం సంభవించి దాదాపు ఆరు లక్షల రూపాయలు నష్టం సంభవించింది. దీంతో గడ్డివాములు కోల్పోయిన బాధిత రైతులకు ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి తరుపున వైసీపీ రాష్ట్ర యువనాయకులు ప్రదీప్ రెడ్డి శుక్రవారం ఆర్థిక సహాయం అందజేశారు. రైతులు పింజరి ఉచ్చప్ప, పింజరి దస్తగిరి, బోయ ఈరన్న, బోయ నాగేష్, పింజరి బుడ్డన్నలకు ఒక్కొక్కరికి 5 వేల రూపాయలు చొప్పున 30 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. అధైర్య పడొద్దని అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ప్రభుత్వం తరపున అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పురుషోత్తం రెడ్డి, గ్రామ సర్పంచ్ దస్తగిరి, వైసీపీ నాయకులు వరస్వామి, ఈరన్న, సత్య, వెంకటేశ్, రంగన్న, భీమన్న, రంగస్వామి, నల్లన్న తదితరులు పాల్గొన్నారు.

అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేస్తాం

విశాలాంధ్ర - దేవనకొండ : దేవనకొండ మండల కేంద్రం నందు కాంగ్రెస్ పార్టీ ముఖ్యుల సమావేశం డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు మహేంద్ర నాయుడు ఆధ్వర్యములో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ సుధకర్ బాబు ముఖ్య అతిథిగా పాల్గొని పార్టీ అభివృద్ధి కై పలు సూచనలు సలహాలు ఇస్తూ కాంగ్రెస్ చరిత్ర కలిగిన ఆలూరు నియోజకవర్గం లో రాహుల్ గాంధీ అడుగుపెట్టిన సందర్భంగా ఈసారి కాంగ్రెస్ జెండా ఎగురవేసి మనం ఆయనకు భాహుమనం ఇవ్వలన్నారు. సోనియా గాంధీ మన పేదల సంక్షేమం కోసం ఎన్నికల హామీలో భాగంగా ప్రతి పేద కుటుంబానికి ప్రతి నెల 5000 రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చారు. అన్నారు. కాంగ్రెస్ చెప్పింది అంటే చేస్తుంది అని మి అందరికీ తెలుసన్నారు .వైసిపికి టిడిపి 10 సంవత్సారాలు అవకాశం యిచ్చిన అవకాశవాద రాజకీయాలు చేస్తున్నాయి తప్ప అభివృద్ధి మరచి పదవులు కోసం పాకులాడమే సరిపోయింది అన్నారు రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ కి అవకాశం ఇస్తే ప్రతి గ్రామానికి హంద్రీనీవా ద్వారా నీరు అందిస్తామని హామీ ఇచ్చారు. హంద్రీ నీవా పూర్తి చేసిందే కాంగ్రెస్స్ అని అన్నారు దేవనకొండ మండలం అభివృద్ధి కి కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాజరన్న, మైనారిటీ నగర అధ్యక్షుడు ఖాజా, దేవనకొండ సీనియర్ నాయకులు ఖాసీం, వెంకటేష్, రాఘవేంద్ర, మధు కర్ణ, హుసేన్, జావిద్, వెంకీ,భాస్కర్, పరమేష్, వివిధ గ్రామాల కార్యకర్తలు పాల్గొన్నారు.
సుమేష్ మరణానికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలి

శాశ్వత రిజిస్ట్రేషన్ పత్రాలు అందజేత

విశాలాంధ్ర - దేవనకొండ రూరల్ : మండలంలో పరిధిలోని తెర్నేకల్ గ్రామంలో సచివాలయం నందు జగనన్న హౌసింగ్ కాలనీ లో ఇల్లు కట్టుకున్న లబ్ధిదారులకు శాశ్వత హక్కు కల్పించే విధంగా రిజిస్ట్రేషన్ పత్రాలు సర్పంచ్ అరుణ్ కుమార్ చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేయడం జరిగింది. భారతదేశంలో ఏ రాష్ట్రం ముఖ్యమంత్రి చేయని పని మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చేసి చూపించాడు. గ్రామంలో 300 వందల పట్టాలకు గాను మొదటి దఫగా 161 లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ పత్రాలుఅందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు భర్త లుముంబా ఎంపీటీసీ, నామాల శ్రీను, మాజీ ఎంపీటీసీలు ఈరన్న, రాఘవేంద్ర,వార్డు మెంబెర్ దొడ్డప్ప, పంచాయతీ కార్యదర్శి రాముడు, వీఆర్వో మునీర్ భాష, ఇంజనీర్ అసిస్టెంట్ గోపాల్ వైసిపి నాయకులు ఏసేపు సాలోమోన్, మరియు సచివాలయం సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

వలసల నివారనలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

ఉపాధి పనులు కల్పించడంలో జాప్యం వీడాలి
పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే మెమోలు జారీ
పిడి.అమర్నాథ్ రెడ్డి

విశాలాంధ్ర - కల్లూరు : గ్రామీణ ప్రాంతాల్లో కూలీలు వలస వెళ్లకుండా ప్రత్యేక చర్యలు తీసుకొని ప్రతి గ్రామంలో ఉపాధి పనులు తక్షణమే ప్రారంభించాలని ఉపాధి హామీ జిల్లా ప్రాజెక్టు అధికారి అమర్నాథ్ రెడ్డి సిబ్బందికి ఆదేశించారు. ఈమేరకు మండల పరిధిలోని పుసులూరు గ్రామంలో చేపడుతున్న ఉపాధి పనులను శుక్రవారం పిడి అమర్నాథ్ రెడ్డి ఆకస్మిక తనిఖీ చేసి జాబు కార్డులను పరిశీలించారు. జాబ్ కార్డులో నమోదైన పేర్లను కూలీల దగ్గర చదివి వారి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాబ్ కార్డు లో ఉన్న వారు మాత్రమే పనుల్లో ఉండాలని ఒకరి బదులు మరొకరు పనులకు హాజరైతే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఉపాధి పనుల దగ్గర నీడ, నీరు, ఫస్ట్ ఎయిడ్ కిట్లు అందుబాటులో ఉంచాలని ఆయన సిబ్బందికి సూచించారు. కొలతల ప్రకారం పనులు చేసి పూర్తిస్థాయిలో కూలీల మొత్తాన్ని పొందాలని కూలీలకు సూచించారు. పనుల్లో సమయపాలన పాటించాలని ఇప్పటివరకు కల్లూరు మండలం లో 14 గ్రామపంచాయతీలో ఉపాధి పనులు ప్రారంభించడం జరిగిందని అందులో 1100 మంది ప్రతిరోజు పనులకు హాజరవుతున్నారని మిగతా

నాలుగు గ్రామపంచాయతీలో కూడా వెంటనే పనులు ప్రారంభించి హాజర్ శాతం పెంచాలని సిబ్బంది ఆదేశించారు. పనుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని జాబ్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి ఉపాధి పనులు సకాలంలో కల్పించి వారికి ఉపాధి కల్పించాలని సూచించారు. ప్రమాదాలు చోటు చేసుకున్నప్పుడు వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందజేసి బాధితులకు మెరుగైన చికిత్స అందించడంతోపాటు ప్రభుత్వాలు అందిస్తున్న భీమా సొమ్మును బాధితుల కుటుంబాలకు అందేలా చూడాలని ఉపాధి హామీ సిబ్బందికి సూచించారు.వేసవికాలంలో ఎండల తీవ్రత రోజురోజుకు అధికమవుతుందని కూలీలు వడదెబ్బకు గురికాకుండా తగు జాగ్రత్తలు తీసుకొని పనుల్లో నీటిని అధికంగా సేవించాలని అలాగే ఏమైనా ఇబ్బందులకు గురైనప్పుడు తక్షణమే సంబంధిత వైద్యులను సంప్రదించి చికిత్సలు పొందాలని అన్నారు. ఇప్పటివరకు జిల్లాలో దాదాపుగా 90 శాతం ఉపాధి పనులు ప్రారంభించడం జరిగిందని 10 శాతం మంది మాత్రం వ్యవసాయ పనులకు వెళుతూ ఉపాధి పనులకు హాజరు కావడం లేదని త్వరలో 100% ఉపాధి పనులు కల్పించి పూర్తి కూలి మొత్తాన్ని ఉపాధి కూలీలకు అందించేందుకు కృషి చేస్తామని ఆయన తెలిపారు. హార్టికల్చర్, సెరికల్చర్, దంపు యాడ్లు, గృహ నిర్మాణాలు, వ్యవసాయ భూములకు వెళ్లే రహదారుల నిర్మాణాలు, మంచినీటి ట్యాంకుల నిర్మాణాలు, డ్రైనేజీ కాలువల నిర్మాణాలు, ప్రభుత్వ సొంత భవనాలు తదితర రకాలుగా ఉపాధి నిధులను ఉపయోగిస్తూ కూలీలకు పనులు కల్పించడం జరుగుతుందని అర్హులైన ప్రతి ఒక్కరూ ఉపాధి పనులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. పనులు కనిపించడంలో ఎవరైనా నిర్లక్ష్యం వస్తే తమ దృష్టికి తీసుకొస్తే బాధ్యులైన వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. సచివాలయ భవన నిర్మాణ పనులను పరిశీలించి అక్కడ జరుగుతున్న పరిస్థితులపై ఆరా తీశారు. అనంతరం ఈసీ మధుబాబు మాట్లాడుతూ మండలంలో 7000 జాబ్ కార్డులు ఉన్నాయని అందులో ప్రతిరోజు 1100 మంది ఉపాధి కూలీలు పరలోక హాజరవుతున్నారని కొన్ని గ్రామపంచాయతీలో వ్యవసాయ పనులు పూర్తి కాకపోవడంతో రైతులు పనులకు హాజరు కావడం లేదని త్వరలో వారు కూడా పనులకు వచ్చేందుకు అవగాహనలు సదస్సులు నిర్వహించి ఉపాధి పనులు సద్విని చేసుకునేలాగా చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టి ఏ రాజేష్ ఎఫ్ఎం మోదిన్ భాష ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.

మంచినీటి ఎద్దడి నివారణకు చర్యలు

విశాలాంధ్ర - హొళగుంద : గ్రామపంచాయతీ సాధారణ సర్వసభ్య సమావేశం సర్పంచ్ చలువాది రంగమ్మ అధ్యక్షతనలో శుక్రవారం జరిగింది. గ్రామ కార్యదర్శి రాజశేఖర్ గౌడ్ పంచాయతీ అభివృద్ధి గురించి వివరించారు. కరువు వర్షం వల్ల 50 శాతం ఇంటి పన్ను వసూలు అయిందని అందరి సహకారంతో గ్రామాభివృద్ధి చేపట్టామని వేసవి ఉన్నందున గ్రామంలో నీటి ఎద్దడి నివారణకు అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. ఫైనాన్స్ నిధుల తో కొత్తగా ఫిల్టర్ గద్ద నిర్మాణం చేపట్టడం జరుగుతుందని చేతి బోరింగ్‌ల మరమ్మతులు చేపడతామని స్పష్టం చేశారు. పంచాయితీ నిధులను వార్డ్ మెంబర్ల అందరికీ సమానంగా పంచాలని ఎవరికీ పక్షపాతంగా వ్యవ హరించవద్దని పలువురు వార్డు మెంబర్లు పేర్కొన్నారు. తేరు వీధిలో చెత్తాచెదారం వెయ్యకుండా అరికట్టాలని కాలనీలను శుభ్రంగ ఉంచుకునేలా చర్యలు తీసుకోవాలని వార్డ్ మెంబర్లు డిమాండ్ చేశారు. అక్రమ కొళాయిలను

తీసివేయకుండా ప్రజలద్వారా డిపాజిట్ సేకరిస్తే పంచాయతీకి నిధులు వస్తాయని గ్రామాభివృద్ధి జరుగుతుందని అందుకు పాలకవర్గ సభ్యులు చొరవ చూపాలని ఈఓఆర్‌డి చంద్రమౌళీశ్వర గౌడ్ పేర్కొన్నారు. తొమ్మిది మంది వార్డ్ మెంబర్లు పంచాయతీ పరిధిలో నిధులు విధుల గురించి ఫిర్యాదించారని పది రోజుల్లోపు విచారించి తగు చర్యలు తీసుకుంటానని స్పష్టం చేశారు. గ్రామాల్లో సిసి రోడ్డు,మంచినీటి పైప్ లైన్ నిర్మాణం, డ్రైనేజ్ నిర్మించాలంటూ వార్డు మెంబర్లు విజ్ఞప్తి చేశారు. సుజల స్రవంతి నీటి సరఫ రా,సంతమార్కెట్, బస్టాండ్ వాహనాల రుసుము వేలం పాటలు ఎన్నికల్లోపు నిర్వహిస్తే పంచాయతీకి ఆదాయం పెరుగుతుందని సమావేశంలో చర్చించారు. చెత్త బండి నిర్వహణ బాధ్యత మరో ముగ్గురిని నియమించాలని వార్డు మెంబర్లు కోరారు. సమావేశంలో ఉపసర్పంచ్ మీనాక్షి,వార్డు మెంబర్లు హమీద్,సుభాన్, అబ్దుల్ రెహమాన్, ఖాదర్ బాషా, శశి శేఖర్, లింగమ్మ పాల్గొన్నారు.

ఓపిఎస్ పునరుద్ధరిస్తారా... గద్దె దిగిపోతారా

విశాలాంధ్ర - గోనెగండ్ల : రాష్ట్రంలో 11 లక్షల మంది ఉద్యోగ ఉపాధ్యాయులకు లబ్ధి చేకూర్చే ఓపిఎస్ విధానాన్ని తిరిగి పునరుద్ధరిస్తారా లేదంటే అధికారంలో నుంచి గద్దె దిగిపోతారా అని ప్రభుత్వాన్ని ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు నక్కా వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రమైన గోనెగండ్ల లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన విరామ సమయంలో యూటీఎఫ్ ఆధ్వర్యంలో ఓట్ ఫర్ ఓపిఎస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఆయన మాట్లాడుతూ గత 2019 ఎన్నికల ముందు నిర్వహించిన పాదయాత్రలో ఇప్పటి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఓపిఎస్ విధానాన్ని తిరిగి అమల్లోకి తెస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత ఐదు సంవత్సరాలు గడిచినా కూడా ఓపిఎస్ ను పునర్దరించకుండా ఇప్పుడు ఆర్థిక కారణాల సాకు చూపి జిపిఎస్ సిపిఎస్ ప్రత్యామ్నాయ విధానాలను సూచించడం రాష్ట్రంలో 11 లక్షల మంది ఉద్యోగ ఉపాధ్యాయులు 60 లక్షల వారి కుటుంబ సభ్యులను మోసం చేయడమే తప్ప మరొకటి కాదని అన్నారు.గత జనవరి 28వ తేదీన రాజమండ్రిలో యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఉద్యోగ ఉపాధ్యాయ ఔట్సోర్సింగ్ కాంటాక్ట్ ఉద్యోగులతో తో సదస్సు నిర్వహించి ఏప్రిల్ మే నెలలో రానున్న 2024 ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు ఓపిఎస్ విధానాన్ని పునరుద్ధరిస్తామని తమ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించే విధంగా ఒత్తిడి తీసుకురావాలని నిర్ణయించామని అన్నారు.అందులో

భాగంగానే కర్నూలు జిల్లాలో ఓట్ ఫర్ ఓపిఎస్ ప్రచార క్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు.అందుకు అనుగుణంగానే ఉద్యోగ ఉపాధ్యా యులందరూ కూడా రానున్న ఎన్నికల్లో ఎవరైతే ఒపీఎస్ విధానాన్ని ఖచ్చితంగా అమలు చేస్తామని స్పష్టంగా ప్రకటిస్తారో వారికే ఓటు వేయాలని అన్నారు. అలా కాకుండా ఉద్యోగ ఉపాధ్యాయులు కార్మికులతో పాటు ప్రభుత్వానికి కూడా నష్టం కలిగించి కార్పొరేట్లకు లబ్ధి చేకూర్చే జిపిఎస్,సిపిఎస్ విధానాలను సూచిస్తారో అలాంటి వారిని సంఘటితంగా అధికారం నుంచి గద్దె దింపుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టియు నాయకులు తిమ్మన్న,యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు రవికుమార్ సహ అధ్యక్షుడు హేమంత్ కుమార్ నాయకులు యెహెూషువా,నరసింహులు ఎల్లప్ప గుమ్మలబాబు చంద్రపాల్, మద్దిలేటి, రామన్ లింగన్న,సలీం,నాగేశ్వర రావు,అక్బర్,రాముడు పాల్గొన్నారు.

పదవీ విరమణ ఉపాధ్యాయుడికి సన్మానం

విశాలాంధ్ర - ఆదోని రూరల్ : మండలంలోని బల్లెకల్ గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మాదాల వెంకట సుబ్రహ్మణ్యం ప్రధానోపా ధ్యాయుడిగా పనిచేస్తూ గతనెల 29న పదవీ విరమణ పొందడంతో శుక్రవారం ఉపాధ్యాయ సంఘం యుటిఎఫ్ సీనియర్ నాయకులు నరసయ్య అధ్యక్షతన ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాని కి ముఖ్య అతిథులుగా పట్టణ,మండల ఎంఈఓలు రాజేంద్రప్రసాద్, శ్రీనివాసులు,ఎస్టియు సీనియర్ నాయకులు మహాదేవప్ప పాల్గొని మాట్లాడారు.ప్రతి ఉద్యోగి ఏదో ఒకరోజు పదవీ విరమణ పొందాల్సిం దేనని, పదవీ విరమణ పొందిన సుబ్రహ్మణ్యం శేష జీవితం ఆనందంగా గడపాలని,సుఖ సంతోషం గా ఉండాలని ఆకర్షించారు. సుబ్రహ్మణ్యం ఎందరో విద్యార్థులను తీర్చిదిద్దిన గొప్ప వ్యక్తిని ఆయన పనితీరుపై కొనియాడారు. కార్యక్రమంలో ఎస్టియు జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి సుంకన్న, ఎస్టియు రాష్ట్ర కౌన్సిలర్ వీరచంద్ర యాదవ్, ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు నాగరాజు,గాదిలింగప్ప, మల్లికార్జున, రామకృష్ణ,సుధాకర్ బాబు,భీమరాజు, తిక్క స్వామి తదితరులున్నారు.

పల్స్ పోలియోని దిగ్విజయం చేయండి

విశాలాంధ్ర - తుగ్గలి : ఈనెల మూడవ తేదీన నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమాన్ని దిగ్వి జయం చేయాలని తహశీల్దార్ షర్మిల తుగ్గలి పగడిరాయి డాక్టర్లు ప్రవీణ్ కుమార్, హరిత లకు సూచించారు. శుక్రవారం మండల కేంద్రమైన తుగ్గలి తహశీల్దార్ కార్యాలయంలో పల్స్ పోలియో కార్యక్రమంపై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వివిధ ప్రభుత్వ కార్యాలయ అధికారులచే పల్స్ పోలియో వాల్ పోస్టర్ను విడుదల చేశారు.అనంతరం ఈ సమావేశాన్ని ఉద్దేశించి డాక్టర్ ప్రవీణ్ కుమార్ డాక్టర్ హరితలు మాట్లాడుతూ ఈనెల మూడవ తేదీ నుండి 5వ తేదీ వరకు జీరో నుండి ఐదు సంవత్సరాల పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేస్తున్నట్లు తెలిపారు. పగిడి రాయి ఆరోగ్య కేంద్ర పరిధిలో 3614 మంది చిన్నారులు, తుగ్గలి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో 3681 మంది చిన్నారులు ఉన్నట్లు గుర్తించామని ఈ పల్స్ పోలియో కార్యక్రమాన్ని చిన్నారుల తల్లిదండ్రులు తప్పక సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ నిజాముద్దీన్ ఎంఈఓ రమా వెంకటేశ్వర్లు గౌడ్,ఎంపీడీవో కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరెడ్డి, ఐసిడిఎస్ సూపర్వైజర్ అంబికా,వీహెచ్ఎన్.సరోజమ్మ, ఫార్మసిస్ట్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలో విద్యర్థిపై పోలీసుల దమనకాండ

విశాలాంధ్ర - తుగ్గలి : ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని రాంపూర్ జిల్లా సిలైబారా గ్రామంలో ఒక పార్క్ వద్ద అంబేద్కర్ విగ్రహాన్ని పెడుతున్న సందర్భంలో అక్కడ ఘర్షణ చోటు చేసుకోవడంతో పదవ తరగతి పరీక్ష రాసిన ఇంటికి వెళ్తున్న దళిత విద్యార్థి అయిన సుమేష్ 17 పోలీసులు కాల్చి చంపడం దుర దృష్టకరమన్నారు. మృతుడు సుమేశ్ మరణానికి సంబంధించిన సాక్షాలు తారుమారు చేసేందుకు సుమేష్ భౌతికయాన్ని వెంటనే పూడ్చి పెట్టారని ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం దళితుల పట్ల వ్యవహరిస్తున్న అమానుష్య దమనకాండలను నిరసిస్తూ సోమేశ్ కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మాధవయ్య మండల కేంద్రంలోని తాసిల్దార్ షర్మిలకు వినతి పత్రం అందజేశారు. సుమేష్ మరణానికి కారణమైన వ్యక్తులను వెంటనే అరెస్ట్ చేసి సుమేశ్ కుటుంబానికి నష్టపరిహారం చెల్లించి వారి కుటుంబాన్ని ఆదుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం.రవి,టి.భీమన్న, టి నెట్టికల్లు, శ్రీరాములు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

విశాలాంధ్ర - పత్తికొండ : సీఎం సహాయ నిధి కింద మంజూరైన 26 లక్షల 66 వేల రూపాయల చెక్కులను శుక్రవారం ఎమ్మెల్యే స్వగృహంలో ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి చేతుల మీదుగా బాధిత కుటుంబాలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నియోజకవర్గంలోని వివిధ ప్రమాదాలలో మృతి చెందిన కుటుంబాలకు, అనారోగ్యాలకు గురైన వారికి వైద్య సేవల నిమిత్తం సీఎం సహాయ నిధి ద్వారా పార్టీలకతీతంగా చెక్కులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఆరోగ్యశ్రీ కింద లేనటువంటి చికిత్సలకు కూడా సీఎం సహాయ నిధి కి దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. చెక్కులు అందుకున్న బాధితులు సీఎం జగన్మోహన్ రెడ్డికి,ఎమ్మెల్యే శ్రీదేవికి కృతజ్ఞతలు తెలిపారు. ఎంపీపీనారాయణదాసు,మండల కన్వీనర్ కారం నాగరాజు,పత్తికొండ, తుగ్గలి,మద్దికేర,వెల్దుర్తి,క్రిష్ణగిరిమండలాల నాయకులు పాల్గొన్నారు.

ఇంతియాజ్ ను కలిసిన ముస్లిం మైనార్టీ నాయకులు

విశాలాంధ్ర - కోడుమూరు : ఈనెల 28వ తేదీన స్వచ్ఛంద పదవి విరమణ చేసి,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరిన సెర్ఫ్ సీఈవో ఐఏఎస్ అధికారి ఏఎండి ఇంతియాజ్ ను కర్నూలు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ విభాగం జనరల్ సెక్రెటరీ సాజిత్ అలీ ఆధ్వర్యంలో కోడుమూరు ముస్లిం మైనార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. శుక్రవారం కర్నూలులోని ఇంతియాజ్ నివాసానికి చేరుకున్న కోడుమూరు ముస్లిం మైనార్టీ నాయకులు ఆయనకు బొకే అందజేసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సాజిత్ అలీ మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో కర్నూలు అసెంబ్లీ స్థానం నుంచి వైసిపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న కలెక్టర్ ఇంతియాజ్‌కు తమ వంతు సహకారాన్ని అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ అజీజ్,ఎండి సాజిద్,రషీద్, హరుణ్,మక్బుల్,షాషా,గద్వాల రఫిక్,బిహార్, జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

విశాలాంధ్ర - ఆస్పరి : ఆస్పరి విద్యుత్ సబ్ స్టేషన్ సమీపంలో శుక్రవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో హాలిగేర గ్రామానికి చెందిన యువకుడు కురువ మహేష్ (21) దుర్మరణం పాలయ్యాడు. పోలీసులు తెలిసిన వివరాల మేరకు సబ్ స్టేషన్ సమీపంలో వేగ నియంత్రణ కోసం పోలీసులు ఏర్పాటుచేసిన డ్రమ్ములను కురువ మహేష్ మోటార్ సైకిల్ పై వేగంగా వెళ్లి ఢీకొట్టడంతో తలకు తీవ్రమైన రక్తపు గాయమైంది. చికిత్స నిమిత్తం ఆస్పరి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లగా ఇక్కడ వైద్యులు ప్రథమ చికిత్స చేసిన అనంతరం కర్నూలుకు రిఫర్ చేయడం జరిగింది. కర్నూలు వెలుగుతుండగా మార్గమధ్యంలో మృతి చెందిన జరిగిందన్నారు. మహేష్ అన్న కుటుంబ సభ్యులు వలసకు వెళుతున్న సందర్భంలో ఆస్పరికి రావడం జరిగింది. వారితోపాటు మహేష్ కూడా వచ్చి వాళ్లను ఆస్పరిలో వదిలి హాలిగేర గ్రామానికి తిరుగు ప్రయాణంలో ఈ ప్రమాదం జరిగింది. మృతుడికి ఎనిమిది నెలల క్రితం వివాహం జరిగినట్లు భార్య శిరీష ఉందన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ హనుమంతప్ప తెలిపారు.

KURNOOL MUNICIPAL CORPORATION

e-Procurement Notice

Tender Notice No,28-1 to 28-51 /GGMP / EE&SE /Knl/23-24 dt.29-2-2024 (3 Days short Tender)

Name of the Scheme	GGMP Funds
No of works	51
Bid document download starting date	02/03/2024 at 5:30 P.M
Bid document download end date	06/06/2024 at 4:00 P.M
Last Date & Time for receipt of Bids	06/03/2024 at 5:00 P.M
Commercial Bid Opening Date	06/03/2024 at 5:30 P.M

Further details and Corrigendum can be seen @ e procurement market place at www.tender.apeprocurement.gov.in A Bhargav Teja, IAS., Commissioner Kurnool Municipal Corporation Kurnool Contact 9849908497, 9849908470

Sd/-A.Bhargav Teja, I.A.S., Commissioner, Kurnool Municipal Corporation, Kurnool.

విశాలాంధ్ర కర్నూలు/నంద్యాల
www.visalaandra.com
కర్నూలు, శనివారం 02, మార్చి 2024

నేడు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మెగా జాబ్ మేళా

విశాలాంధ్ర -నంద్యాల రూరల్ : నంద్యాల పట్టణంలోని బొమ్మల సత్రంలో ఉన్న పీఎస్సీ అండ్ కేవీఎస్సీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు నేడు శనివారం 2వ తేది ఉదయం 9గంటలకు మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు నంద్యాల ఎమ్మెల్యే రవిచంద్ర కిషోర్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ డా.శశికళ వెల్లడించారు.శుక్రవారం ఈ మేరకు జాబ్ మేళాకు సంబంధించిన బ్రోచర్ ను ఎమ్మెల్యే శిల్పా శుక్రవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువుకుంటున్న నిరుద్యోగ విద్యార్థిని విద్యార్థులు జాబ్ మేళాలో పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. కమిషనరేట్ ఆఫ్కాలేజ్ ఎడ్యుకేషన్ ఆద్వర్యంలో మెగా జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ జాబ్ మేళాలో 20కి పైగా మల్టీనేషనల్ కంపెనీల ప్రతినిధులు పాల్గొని ఇంటర్వ్యూలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆయా కంపెనీలకు సంబంధించిన ఉద్యోగాలకు అవసరమైన విద్యార్హతలను కలిగిన విద్యార్థులు వారి రిజ్యూమ్ లను సిద్ధం చేసుకోవాలని, ముందస్తు రిజిస్ట్రేషన్ చేసుకొని జాబ్ మేళాలో పాల్గొనవచ్చన్నారు. ఆయా కంపెనీలలో దాదాపుగా 500కు పైగా ఉద్యోగాలను కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఒక్కొక్క కంపెనీకి సంబందించి విద్యార్థులు రెజ్యూమ్ లను వేర్వేరుగా సమర్పించవలసి ఉందన్నారు. ఈ జాబ్ మేళాలో నంద్యాల జిల్లా పరిదిలోని 9 ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు పాల్గొన నున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జేకేసీ కోఆర్డినేటర్ పార్వతి, ప్రతాప్రెడ్డి, డీఎస్ఓఓ ఏపీఎస్ఎస్ఓసి మెంటర్లు పాల్గొన్నారు.

బనగానపల్లె నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం

విశాలాంధ్ర - బనగానపల్లె : సాధారణ ఎన్నికలు కేవలం 50 నుండి60 రోజులు మాత్రమే ఉండడంతో బూత్ , క్లస్టర్, యూనిట్ ఇన్చార్జులు, టీడీపీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం అహర్నిశలు కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు.స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బనగానపల్లె నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం మరియు శంఖారావం శిక్షణ కార్యక్రమం మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బీసీ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ "బాబు ష్యూరిటీ- భవిష్యత్తు గ్యారంటీ" సూపర్ సిక్స్ పథకాలు యువతకు 20 లక్షల ఉద్యోగాలు,3000 ల రూపాయలు నిరుద్యోగ భృతి, తల్లికి వందనం కింద బడికి వెళ్లే ప్రతి బిడ్డకు ప్రతి ఒక్కరికి సంవత్సరానికి 15000 ల రూపాయలు,ప్రతి రైతుకు 20వేల రూపాయలు,ప్రతి ఇంటికి ఏటా మూడు గ్యాస్ సిలిండర్లు,18 ఏళ్ళు నిండిన ప్రతి స్త్రీకి నెలకు1500రూపాయలు, ఉచిత బస్సు ప్రయాణం, బీసీలకు రక్షణ చట్టం వంటి ఎన్నికల హామీలను క్లస్టర్,యూనిట్,బూత్ ఇంచార్జి లు ప్రతి ఇంటికి వెళ్ళి ఈ పథకాల గురించి ప్రజలకు వివరించాలని తెలిపారు. అనంతరం బిసి శంఖారావం కిట్లను టిడిపి నాయకులకు కార్యకర్తలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాట్ రెడ్డి మల్లికార్జున రెడ్డి, సర్పంచులు తులసి రెడ్డి, బెడుదల మహేశ్వర్ రెడ్డి, టంగుటూరు సీనయ్య, బురానుద్దీన్, బొబ్బల గోపాల్ రెడ్డి, రాయలసీమ సలం, కొనిదల పుల్లారెడ్డి, భూషణ, కృష్ణ నాయక్,బండి మౌలిశ్వర రెడ్డి, రామ మద్దిలేటి రెడ్డి, బీసీ మదన్ భూపాల్ రెడ్డి, అమర్నాథ్ రెడ్డి, ఖాసింబాబు , శంకేశ్వర్ రెడ్డి, నారాయణరెడ్డి, బోయ బాలనాయుడు, వార్డు మెంబర్ అత్తర్ కలం, వెల్కమ్ అల్తాఫ్,పివి కుమార్ రెడ్డి, రఘునాథ్ రెడ్డి టీడీపీ సీనియర్ నాయకులు, క్లస్టర్ ఇంచార్జు, యూనిట్ ఇంచార్జు, బూత్ ఇంచార్జు తదితరులు పాల్గొన్నారు.

9న వికలాంగులు చలో అమరావతి

విశాలాంధ్ర - కోవెలకుంట్ల : ఈనెల 9న వికలాంగులు చలో అమరావతి కార్యక్రమం చేపట్టినట్టు విహెచ్పిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు దేవరాజు ఒక ప్రకటనలో వికలాంగులకు తెలియ జేశారు. రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులపై సవతి తల్లి ప్రేమ కనపరుస్తుందని ఏ ఒక్క డిమాండ్ సక్రమంగా ఈ ప్రభుత్వం నెరవేర్చలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.మందకృష్ణ మాదిగ నేతృత్వంలో ఈనెల 9న గుంటూరులోని నాగార్జున యూనివర్సిటీలో అన్ని పార్టీల వారితో కలిపి వికలాంగుల సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. వికలాంగులకు 3000 నుండి 6000 పెన్షన్ పెంచుట, వికలాంగులకు 6 ఉచిత సిలిండర్లు పంపిణీ చేయుట, వికలాంగులకు రాజకీయ రిజర్వేషన్ కలిగించడం, వికలాంగులకు ఎటువంటి సూరిటి లేకుండా ప్రభుత్వం ద్వారా రూ.10 లక్షల రుణాలు కలిపించడం, వికలాంగుల 2016 అట్రాసిటీ చట్టం అమలు చేయటం, వికలాంగులకు ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇల్లు ప్రభుత్వమే నిర్మించుట, తదితర 22 డిమాండ్ల సాధనకై చలో వికలాంగుల కార్యక్రమం అమరావతి చేపట్టినట్లు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వికలాంగులు నంద్యాల జిల్లా ఎంఎస్పి అధ్యక్షులు కత్తి ఓబులేసు, జిల్లా నాయకుడు రాజు, కోవెలకుంట్ల మండల అధ్యక్షుడు విజయ్ కుమార్, జిల్లా మహిళా విభాగం గాయత్రి, వికలాంగులు ఓబులేసు సుబ్బరాయుడు నాయుడు రాములమ్మ హుసేని తదితరులు పాల్గొన్నారు.

పెట్రేగి పోతున్న బైక్ దొంగలు

విశాలాంధ్ర- వెలుగోడు : వెలుగోడు పట్టణంలో బైక్స్ దొంగతనాలు పెరిగిపోతున్నాయి. దొంగలు పేట్రేగి పోతున్నారు. పగలు, రాత్రి అనే తేడా లేకుండా దొంగతనాలు చేస్తున్నారు. ఇన్ని దొంగతనాలు జరుగుతున్నా పోలీసులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు ప్రవర్తిస్తున్నారు. వారిలో ఎలాంటి చలనం రాలేదు.పట్టణంలోని చెంచు కాలనీలో పట్ట ప గలే 15 రోజుల క్రితం హెూండా షైన్బండి, 3 నెలల క్రితం నవీన్ అనే వ్యక్తి చెందిన పోస్టాపీసు వద్ద పల్సర్ బండి, వారం రోజుల క్రితం సి.పి నగర్లో మినరల్ ప్లాంటు వద్ద ఉంచిన లోకేశ్ కు చెందిన హెూండా శైన్ బైక్ ను గుర్తు తెలియని వ్యక్తులు దొంగతనం చేశారు. ఆ బైక్లు ఇంత వరకు దొరక లేదు. సి.పి.నగర్ మస్జిద్ వద్ద మజీద్ అనే వ్యక్తి కి చెందిన 1599 నెంబర్ బండి 28 తేదీ దొంగలించబడ్డది. గురువారం రాత్రి సి.పి.నగర్ ప్రాంతంలో నలుగురు యువకులు నిన్న రాత్రి సంచరించి నట్లుకొందరు మేల్కొని అరవగా పరార్ అయినట్లు కాలనీవాసులు తెలి పారు. ఇప్పటికైనా పోలీసులు తగినచర్యలు తీసుకోవాలని కోరుచున్నారు.

రాష్ట్రంలో రాక్షస పాలన రాజ్యమేలుతుంది

విశాలాంధ్ర-నందికొట్కూరు: రాష్ట్రంలో ప్రజలను మోసం చేస్తూ రాక్షస పాలన రాజ్యమేలుతుందని టిడిపి రాష్ట్ర ఎస్సీ సెల్ ఆర్గనైజింగ్ సెక్ర టరీ గిత్త జయసూర్య అన్నారు. టీడీ పీ నంద్యాల పార్లమెంట్ ఇన్చార్జి మాండ్ర శివానందరెడ్డి, నందికొట్కూరు ఇంచార్జ్ గౌరు వెంకటరెడ్డి ఆదే శాల మేరకు శుక్రవారం నందికొట్కూరు పట్టణం 13వ వార్డులో స్థానిక టీడీపీ నాయకులు ఎల్లయ్య ఆచారి, ఏసేపులతో కలిసి భవిష్యత్తుకు గ్యా రంటీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జయ సూర్య పాల్గొని 13వ వార్డులో ఇంటింటికి వెళ్లి చంద్రబాబు నాయుడు ప్రకటించిన మినీ మానిఫెస్టో గురించి ప్రజలకు వివరించి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాండ్ర సురేంద్రనాథ్ రెడ్డి,భాస్కర్ రెడ్డి, మూర్తుజావలి, జాకీర్ హుసైన్ ,మహిళ అధ్యక్షురాలు మినాక్షిదేవి,లక్ష్మీ,రుబియా,శ్రీకాంత్ గౌడ్, వేణుగోపాల్, గోపాల్, భరత్, మల్లికార్జునరెడ్డి, సత్తార్మియ్య, వహీ ద్, కళాకర్, నిమ్మకాయల రాజు, ఉపేంద్ర, పుష్పరాజు, ముత్తు, రావుఫ్, మహమ్మద్, రఫీ, గిరి, బాబు, అబ్దుల్, నూరు,ఎల్లీశ్వర్రెడ్డి, కిరణ్, ఎరు కలి తిలక్, ఇంతియాజ్, షాషా, మట్ట, హుసైన్, వడ్డే శ్రీను, ప్రేమ్, ఇంతియాజ్, ప్రేమ్రాజ్, సూరి, నరసింహరెడ్డి, మాబాష, జయన్న తది తరులు పాల్గొన్నారు.

గిరిజనులకు సబ్సిడీ రుణాలు మంజూరు చేయాలి

విశాలాంధ్ర-నంద్యాల రూరల్ : రాష్ట్ర వ్యాప్తంగా సమస్యలు ఎదుర్కొం టున్న గిరిజనులను అభివృద్ధి చేసేందుకు బ్యాంకులకు సంబంధం లే కుండా గిరిజనులకు సబ్సిడీ రుణాలు ఇవ్వాలని జిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు రాజు నాయక్ పేర్కొన్నారు. శుక్రవారం విజయవాడలోని గిరిజన సం క్షేమ శాఖ డైరెక్టర్ వెంకట మురళి ఐఏఎస్ అధికారిని కలిసి వివిధ అంశా లతో కూడిన వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జిపిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాజునాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలోని ఉన్న గిరిజనుల అభి వృద్ధికి గిరిజన సంక్షేమశాఖ ద్వారా ఎటువంటి బ్యాంక్ లింకుతో సంబం ధం లేకుండా సబ్సిడీ రుణాలు మంజూరు చేయాలని సంక్షేమ శాఖ డైరెక్టర్కి విజ్ఞప్తి చేశారు. కాగా గిరిజనులు ఇప్పటికీ వెనుకబాటుకు గురవుతున్నారని, సంక్షేమ అభివృద్ధికి తోడ్పాటు అందించేందుకు, ఉపాధి కల్పనలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ రుణాలు పథకం మంజూరు చేసి ఎటువంటి బ్యాంకు లింకుతో సంబంధం లేకుండా ఎస్టీ కార్పొరేషన్ ద్వారా రుణాలు మంజూరు చేయాలని కోరారు.



ధోబిఘాట్ రోడ్డు పనులకు ఆర్థికసాయం

విశాలాంధ్ర-ఆత్మకూరు టౌన్ : పట్టణంలో 6వ వార్డు నందు మహబూబ్ మసీద్ రోడ్డుకు రూ.10లక్షల నిధులతో సీసీ రోడ్డు భూమి పూజ ఎమ్మెల్యే శి ల్పా చక్రపాణిరెడ్డి చేశారు. రజ క సంఘం సభ్యులకు దోబీ ఘాట్రోడ్డు పనులకు తన సొంత నిధులు నుండి రూ.60 వేలు ఆర్థిక సాయం ఎమ్మెల్యే అందజేశారు. రజక సంఘం సభ్యులు మాట్లాడుతూ ఎమ్మెల్యే శిల్పా మాటిచ్చారంటే కచ్చితంగా నెరవేస్తారని మాటిచ్చిన ప్రకారం రోడ్డు పనుల కొరకు రూ. 60వేలు ఆర్థిక సాయం అందించినందుకు ఎమ్మెల్యేకి రజక సంఘం తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.పట్టణ ఏబీమ్ పాలెం చెందిన రాజేష్ కి ఇటీవల యాక్సిడెంట్ అయ్యి గాయాలైన విషయం నాయకులు ద్వారా తెలుసుకొని తక్షణమే తన సొంత నిధులు నుండి రూ.5వేలు ఆర్థిక సాయం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి కౌన్సిలర్లు విజయ్ చౌదరి, మార్కెట్ యార్డ్ చైర్మన్ బాలస్వామి, మునీర్, బి మాబు, అధ్యక్షులు ,యువ నాయకులు, పాల్గొన్నారు.

స్థలం ఖాళీ చేయమని ముందే చెప్పాం

విశాలాంధ్ర -చాగలమర్రి : చాగలమర్రి లోని ముత్యాలపాడు బస్టాండ్ లో ఉన్న నా స్వస్థలంలో లాలు గ్యారేజ్ ఖాళీ చేయమని నాలుగు నెలల ముందే చెప్పామని వైసిపి మండల ఉపాధ్యక్షుడు, స్థల యజమాని ముల్లా ఖాదర్ బాషా తెలిపారు. శుక్రవారం స్థానిక వైసిపి పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. బైక్ మెకానిక్ లాలూ ను పార్టీ మారాడని తాముఖాళీ చేయించలేదని పార్టీకి దీనికి సంబంధం లేదన్నారు. ఆ స్థలంలో నిర్మాణం చేపట్టాలన్న ఉద్దేశంతోనే ఖాళీ చేయించామని మరో ఆలోచన లేదన్నారు. అయితే ఈ విషయాన్ని తప్పుగా ఊహించుకున్న టీడీపీ యువ నాయకుడు జగత్ విఖ్యాత్రెడ్డి పార్టీ మారాడని అందుకే స్థలంఖాళీ చేయించారని చెప్పడం సబబు కాదన్నారు. నిజానిజాలు తెలుసుకొని మాట్లాడితే బాగుంటుందని అన్నారు. కార్యక్రమం

విశాలాంధ్ర - చాగలమర్రి : రాష్ట్ర తెలుగుదేశం పార్టీ మైనారిటీ సెల్ ఉపాధ్యక్షుడు ముల్లా అన్సర్బాష జన్మదిన వేడుకలను పురస్కరించుకొని శుక్రవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండలం లోని నగళ్ళపాడు గ్రామ సమీపంలో గల క్రైస్తవ అనాధ వృద్ధాశ్రమంలో రాష్ట్ర టిడిపి మైనారిటీ సెల్ ఉపాధ్యక్షుడు అన్సర్ భాష జన్మదినం సందర్భంగా టిడిపి నాయకులు జెట్టి నాగరాజు,గఫార్,మద్దూరు మాబులాల్ ఆధ్వర్యంలో అనాధల మధ్య కేక్కోసి పంచిపెట్టారు.అనంతరం

అనాధలకు అన్నదానం

అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు సమీ, అజీం, సుధాకర్, నూరు భాష, షబ్బీర్, అజీం, టైలర్ ఖాధర్, బారిక్చామల్, కెఆర్కె రవి, శ్యాబుల్, సాయి, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

అవుకు: మండలంలోని కుంట్లకుంట్ల గ్రామ పరిధిలోని శ్రీ హజరత్ అపాంశా వలి (టెక్కేస్వామి) ఉరుసు ఉత్సవాలు ఘనంగా ముగిశాయి. మూడు రోజులుగా జరుగుతున్న వరుస ఉత్సవాలలో భాగంగా శుక్రవారం ఉర్సు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కునుకుంట్ల గ్రామ పెద్దలు గూడాల మురలీధర్ రెడ్డి, గూడాల ప్రతాప్ రెడ్డిల ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. ఉరుసు రోజున స్వామివారికి ప్రత్యేక ఫతేహాలు సమర్పించి భక్తులు ముక్కులు తీర్చుకున్నారు. కర్నూలు, నంద్యాల, కడప ,అనంతపురం, చిత్తూరు జిల్లాల నుండి భక్తులు పెద్ద ఎత్తున తరలిరావడంతో ఉరుసు ప్రాంతమంతా భక్తులతో కిక్కిరిసిపోయింది. భక్తుల సౌకర్యార్థం బనగానపల్లి, కోవెలకుంట్ల, తాడపత్రి డిపో నుండి ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేశారు. గుడాల సోదరుడు మురలీధర్ రెడ్డి, ప్రతాపరెడ్డిల ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపట్టారు.

అహెూబిలంలో వైభవంగా స్వాతి వేడుకలు

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : ప్రముఖ పుణ్య క్షేత్రమైన అహెూబిలంలో నరసింహస్వామి జన్మనక్షత్రం స్వాతి సందర్భంగా శుక్రవారం విశేష పూజలు వైభవంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఉత్సవమూర్తులు శ్రీదేవి, భూదేవి ప్రహ్లాద స్వాములను కొలువుంచి ప్రత్యేక అలంకరణ నిర్వహించారు. అలాగే క్షేత్రంలోని నవనారసింహ ఆలయాల్లో ప్రత్యేక అభిషేక అర్చనలుజరిపారు. భక్తులు నల్లమల అటవీ ప్రాంతంలోని నవ నరసింహ స్వాములను దర్శించుకొని దిగువ అహెూబిలంలో నిర్వహించిన స్వాతి వేడుకల్లో పాల్గొన్నారు. దిగువ అహెూబిల ఆలయ ప్రాంగణంలో సుదర్శన హెూమం కార్యక్రమం నిర్వహించారు. పూజ కార్యక్రమాలను దేవస్థానం ప్రధాన అర్చకులు కేవీ వేణుగోపాల్, అర్చకులు నిర్వహించారు.

మాజీ ఎమ్మెల్సీ గంగుల దంపతుల పూజలు

ప్రముఖ పుణ్యక్షేత్రమైన అహెూబిలంలో సోమవారం మాజీ ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్ రెడ్డి, ఇందిర దంపతులు పూజలు జరిపారు. వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. దిగువ అహెూబిలంలోని లక్ష్మీ నరసింహస్వామి, అమృతవల్లి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు జరిపారు. దిగువ అహెూబిలంలో నిర్వహించిన స్వాతి వేడుకల్లో పాల్గొన్నారు. దేవస్థానం తరపున అర్చకులు గంగుల ప్రభాకర్ రెడ్డి దంపతులను ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. వారి వెంట మండల ఉపాధ్యక్షులు నాసారి నాగేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అహెూబిలేశుడి సన్నిధిలో రాయల్ కాప్స్ సభ్యులు

స్వాతి సందర్భంగా నవ నారసింహ క్షేత్రాలను రాయల్ కాప్స్ గౌరవ సలహాదారుడు గూడూరు సంజీవ రాయుడు, ఏపీ, తెలంగాణ యూత్ పొలిటికల్ ప్రెసిడెంట్ అంగం శివ రాయల్, మనోజ్, రాహుల్, మాజీ సర్పంచ్ చౌటపల్లి పాములేటి, మనోజ్ తదితరులు స్వామివార్లను దర్శించుకున్నారు.

నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని రాష్ట్ర జల వనరుల శాఖ ప్రభుత్వ సలహాదారులు గంగుల ప్రభాకర్ రెడ్డి, శాసనసభ్యులు గంగుల బిజేంద్రారెడ్డి అన్నారు.. శుక్రవారం ఆళ్లగడ్డ మండలంలోని బాచాపురం, జి. జంబులదిన్నె, గోపాలపురం, నల్లగట్ల తదితర గ్రామాలలో నూతనంగా నిర్మించిన సిసి రోడ్లను, వాటర్ ట్యాంక్ మరియు బ్రిడ్జిలు మరియు కల్వర్టు తో పాటు నాడు-నేడు కింద పాఠశాలలో చేసిన అభివృద్ధి పనులను ఎంపిపి గజ్జల రాఘవేంద్ర రెడ్డి ఆధ్వర్యంలో నంద్యాల ఎంపి పోచా బ్రహ్మానందరెడ్డితో కలిసి వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సహకారంతో నియోజకవర్గంలో ఐదు సంవత్సరాల కాలంలో ఎన్నో అభివృద్ధి పనులు చేశామన్నారు.. అలాగే అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించామన్నారు.. కావున ప్రజలు కూడా ఆలోచించి రానున్న ఎన్నికల్లో వైకాపాను గెలిపించాలన్నారు.. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నందీశ్వరయ్య, ఉపసర్పంచ్ లక్ష్మీదేవి, జడ్పిటిసి లక్ష్మీదేవి, రాచంరెడ్డి రామ్మోహన్ రెడ్డి, యాదవాడ నరసింహారెడ్డి, మర్రిపల్లె తులసీశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భేటీ బచావో బేటి పడావో - సీడీపీవో ఉమామహేశ్వరమ్మ

విశాలాంధ్ర-బనగానపల్లె: పట్టణంలోని స్థానిక ప్రభుత్వా డిగ్రీ కళాశాల నందు ఐసిడిఎస్ సిపిడిఓ ఉమామహేశ్వరమ్మ భేటీ బచావో బేటి పడావో కార్యక్రమాన్ని ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త కౌసల్య దేవి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ ఐ స్వర్ణలతాదేవి అధ్యక్షత వహించారు. సీడీపీవో ఉమామహేశ్వరమ్మ మాట్లాడుతూ బేటీ బచావో బేటీపడావో అనేది భారత ప్రభుత్వం యొక్క సహకార కార్యక్రమం. మహిళా మరియు శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ, మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ మరియు ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ ఈ పథకాన్ని ప్రారంభించాయని, ఈ కార్యక్రమం ద్వారా ఆడ శిశుహత్యలను అరికట్టాలని ప్రతి ఆడబిడ్డకు భద్రత మరియు రక్షణ ఉండేలా కొత్త పథకాలను అభివృద్ధి చేయాలనే సహకారంతో పని చేస్తుందని ప్రతి ఆడపిల్లకు నాణ్యమైన విద్య అందేలా చూడాలి అనే మూడు లక్ష్యాలతో పనిచేస్తుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో అధ్యాపకులు రామకృష్ణ, ఐసిడిఎఫ్ సూపర్వైజర్లు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు స్థలం ఇచ్చిన ఘనత మనదే- ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి

విశాలాంధ్ర-ఆత్మకూరు టౌన్ : ఆత్మకూరు మార్కెట్ యార్డ్లో ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్ పత్రాలు పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి హాజరయ్యారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా ఆత్మకూరు మున్సిపాలిటీ నందు సెంటున్నర స్థలం ఇచ్చిన ఘనత మనదే అని తెలిపారు. ఆత్మకూరు మండల, పట్టణవాసులందరికి ఇంటి పట్టాలు ఇవ్వడమే కాకుండా వారికి మన ప్రభుత్వం ద్వారా పూర్తిస్థాయి హక్కు రిజిస్ట్రేషన్ చేసి ఇస్తున్నామంటే అదికేవలం రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్రెడ్డితోనే సాధ్యమైందన్నారు. 1 1/2 స్థలంలో చాలా చూడ చక్కని ఇల్లు నిర్మించుకున్నా రని కొనియాడారు, అదే విధంగా ఇళ్ల స్థలాల విషయంలో ఏదైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. రాబోయే రోజుల్లో ఎన్నికలు రాబోతున్నాయని ప్రతిపక్ష నాయకుల కల్లబొల్లి మాటలు ఎవరు నమ్మొద్దని లబ్ధిదారులను ఉద్దేశించి ప్రసంగించారు అదేవిధంగా ప్రతిపక్ష నాయకుల బూటకం పథకాల గురించి ఎవరు నమ్మొద్దని, మన వైఎస్ఆర్ ప్రభుత్వం మేనిఫెస్టోను 99% అమలు చేసిన ఘనత కేవలం వైసీపీ ప్రభుత్వం చెబుతుందన్నారు. నియోజవర్గ నాయకులు శిల్ప భువనేశ్వర్ రెడ్డి,ప్రజాప్రతినిధులు వైసీపీ ప్రభుత్వం అందిస్తున్న పథకాల గురించి ఎమ్మెల్యే చేస్తున్న సేవా కార్యక్రమాల గురించి కొనియాడారు. అదేవిధంగా శిల్ప చక్రపాణిరెడ్డి 3న ఆత్మకూరులో షాదిఖానా ప్రారంభోత్సవానికి అందరూ పాల్గొనాలని పిలుపు నిచ్చారు. ఆత్మకూరు మండల మరియు పట్టణ లబ్ధిదారులకు ఎమ్మెల్యే శిల్పా చేతుల మీదుగా ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్ పత్రాలను అందజేశారు.

నూతన కమిషనర్గా టి.సుధాకర్రెడ్డి

విశాలాంధ్ర-నందికొట్కూరు: నందికొట్కూరు పట్టణ పురపాలక సంఘం నూతన కమిషనర్గా టి.సుధాకర్ రెడ్డి శుక్రవారం మున్సిపల్ కార్యాలయం తన ఛాంబర్ లో బాధ్యతలు చేపట్టడం జరిగింది. ఈయన తిరుపతిలో జిల్లా ఆడిట్గా పనిచేస్తూ నందికొట్కూరు కమిషనర్ గా బదిలీపై రావడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి, మున్సిపల్ ఉద్యోగులు పూలమాల శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపి ఆయనకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నందికొట్కూరు పట్టణ అభివృద్ధికి తన వంతుగా అన్ని విధాలా సహకరించి పట్టణాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళ్లేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

యూకేఆర్ యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

విశాలాంధ్ర-నందికొట్కూరు: మహా శివరాత్రి సందర్భంగా శ్రీశైలానికి కాలినడకన వెళుతున్న శివ స్వాములకు, పాద యాత్రికులకుయూకేఆర్ యూత్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. నందికొట్కూరు పట్టణంలో ఎన్టీఆర్ జలాశయం సమీపంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాని వైసీపీ నాయకులు కౌన్సిలర్ ఉండవల్లి ధర్మారెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాతల సహకారంతో యూకేఆర్ బ్రాహ్మణ కొట్కూరు వైసీపీ నాయకులు ఉదయ్కిరణ్రెడ్డి యూత్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు.శుక్రవారం నుండి 5 వ మంగళవారం వరకు ఐదు రోజుల పాటు శ్రీశైలానికి కాలినడకన వెళ్ళే భక్తులకు, శివ స్వాములకు అన్నదాన కార్యక్రమం కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో యూకేఆర్ యూత్ సభ్యులు పండు, వంశీ, హరి, మహేష్, సాయి, చింటూ రాజేష్, మధు, కిరణ్, తిరుమలేష్, రవి, ధను, తదితరులు పాల్గొన్నారు.

గ్రామస్థాయి వ్యవసాయ సలహా మండలి..

విశాలాంధ్ర- ఆత్మకూరు రూరల్ : మండలంలోని ఆత్మకూర్ అర్బన్ రైతు భరోసా కేంద్రం నందు గ్రామస్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గ్రామస్థాయి వ్యవసాయ సలహా మండలి చైర్మన్ షేక్ హాజీ బైరాపురం మహబూబ్ బాషా మాట్లాడుతూ ఖరీఫ్ సంబంధించి రైతులకు ఇన్సూరెన్స్ వర్తింపజేయాలని అలాగే ఖరీఫ్ 2024 సంబంధించి రైతులకు 50 శాతం సబ్సిడీతో విత్తనాలు మరియు పురుగుమందులు ఇవ్వాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో బహుళ ప్రయోజనం విస్తరణ అధికారులు ఎస్.రవిగౌడ్, శివశంకర్నాయక్, సలహా మండలి సభ్యులు నబి సాహెబ్, మోమిన్ ఇబ్రహీం ఖలీలుల్లా, మోమిన్ మునీర్ భాష మరియు రైతులు పాల్గొన్నారు.

గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్యం

విశాలాంధ్ర -ఊపాడుబంగ్లా : గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలన్నదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి లక్ష్యమని సర్పంచు లచ్చుమ్మ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని తరిగొప్పుల ప్రాథమిక పాఠశాల ఆవరణంలో రెండో విడత జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. ఈవైద్య శిబిరంలో 612 మంది రోగులకు బంగ్లా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి గంగాధర్ ఆధ్వర్యంలో స్పెషలిస్ట్ వైద్యులు పూర్ణేశ్వరరావు, ప్రవీణ్ కుమార్ రోగులకు చికిత్సలు అందించి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు.

భారీగా వైసీపీలోకి వలసలు

విశాలాంధ్ర - నంద్యాల: స్థానిక దేవనగర్, మూల్లాన్ పేట, నూనెపల్లె, ఉప్పరిపేట,ఫారుక్నగర్ ప్రాంతాలకు చెందిన టీడీపీ, జనసేన పార్టీలను వీడి వైఎస్సార్సీపీలోకి 300 కుటుంబాలకు చెందిన వారు వైసీపీ నాయకులు ప్రదీప్రెడ్డి, దేవనగర్ బాష, సుధీర్, అడ్వకేట్ ప్రతాప్ రెడ్డి అర్జున్, రవికుమార్, రవికిరణ్, మణికంఠల ఆధ్వర్యంలోఎమ్మెల్యే శిల్పా సమక్ష్యంలో చేరారు. వీరందరిని ఎమ్మెల్యే పార్టీకండువాలను కప్పి సాదరంగా ఆహ్వానించారు. పార్టీ బలోపేతానికి కృషిచేయాలని వారికి ఎమ్మెల్యే పిలుపు నిచ్చారు.

మంచి నీటి ట్యాంకర్లను ప్రారంభించిన బైరెడ్డి

విశాలాంధ్ర-నందికొట్కూరు: వేసవిలో నీటి ఎద్దడి ఏర్పడటంతో ప్రజలు ఇబ్బందులు పడకుండా, ప్రజల దాహార్తిని తీర్చేందుకు నందికొట్కూరులో నిరంతరాయంగా నీటిని సరఫరా చేయుటకు నియోజకవర్గ సమన్వయకర్త, ఎమ్మెల్యే అభ్యర్థి డా. దార సుధీర్ రెండు మంచి నీటి సరఫరా ట్యాంకర్లను పట్టణ మున్సిపల్ కార్యాలయానికి అందజేశారు. శుక్రవారం వాటిని ఏపీ షాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి, కమిషనర్ సుధాకర్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో వైస్చైర్ పర్సన్ అర్షపోగు ప్రశాంతి, కో-ఆప్షన్ సభ్యులు కేశవరెడ్డి శ్రీనివాసరెడ్డి, అబుల్ గఫార్ పట్టణ అధ్యక్షులు మన్సూర్, ఉపాధ్యక్షులు చింతా విజ్జి, జిల్లా ఎక్జిక్యూటివ్ మెంబర్ ఉస్మాన్ బేగ్, కౌన్సిలర్ లు కాటెపోగు చిన్న రాజు, మనపాడు అశోక్, చాంద్ భాష, అబ్దుల్ రవూఫ్, చెరుకు సురేష్, లాలు ప్రసాద్, షేక్ నాయబ్, అల్లూరి క్రిష్ణ, మందడి రవీంద్రారెడ్డి, సన అబ్దుల్లా, జె.రాధిక, శాంతకుమారి, చింత లక్ష్మీదేవి, సఫ్లయర్ సత్య నారాయణ, గుర్రాల భాస్కర్రెడ్డి, బోయశేఖర్, శాలి భాష, బ్రహ్మయ్య ఆచారి, కురువ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మహాగర్జన జయప్రదం చేయండి

విశాలాంధ్ర - వెలుగోడు : ఈ నెల 9న అమరావతిలో జరిగే వికలాంగుల మహా గర్జన ను వికలాంగులు వేలాదిగా తరలి వచ్చి జయప్రదం చేయాలని మండల అధ్యక్షుడు అబ్దుల్ రవుఫ్ కార్యదర్శి ఇంతియాజ్, ఎంఎస్పీ జిల్లా ఉపాధ్యక్షుడు నాగ శేషులు పేర్కొన్నారు. వెలుగోడు మండలంలో ఉన్నటువంటి విభిన్న ప్రతిభావంతుల సంఘాల నాయకులతో కలిసి శుక్రవారం కరపత్రాలు విడుదల చేయడం జరిగింది. రాష్ట్రంలోని ప్రతిభావంతుల సమస్యలపై మంద కృష్ణ మాదిగ ఆదేశాను సారం గుంటూరు జిల్లా నాగార్జున యూనివర్సిటీ ఆవరణ దగ్గర వికలాంగుల మహాగర్జన ను చేయాలని సంకల్పించిన మందకృష్ణ విభిన్న ప్రతిభావంతుల యొక్క డిమాండ్లను ప్రభుత్వము దృష్టికి తేవాలని తలంచాము.

ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ నాయకులు బండి ఆరోగ్యం,జుటూర్ రమణ,వాదం వెంకట రమణ,మొల్ల ఖాదర్ బాష, ఎల్లమ్మ విష్ణువర్ధన్, సుంకమ్మ, అన్వర్, నూరుల్లా తదితరులు పాల్గొన్నారు.